మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# డా.బి.సదాశివయ్యకు ఉత్తమ జీవవైవిధ్య పరిరక్షణ అవార్డు



అవార్డు అందుకుంటున్న డా.బి.సదాశివయ్య

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త :** అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి సబభ్యులు జడ్చర్లలోని డా.బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు డా.బి.సదాశివయ్యకు ఉత్తమ జీవ వైవధ్య పరిరక్షణ అవార్డును హైదరాబాద్‌లోని భాస్కర్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో మంగళవారం ప్రదానం చేశారు. సదాశివయ్య గత పది సంవత్సరాలుగా జీవ వైవిధ్య పరిరక్షణకు చేసిన కృషిని గుర్తించి అవార్డును ప్రదానం చేసినట్లు రాష్ట్ర జీవ వైవిధ్య మండలి ప్రధాన కార్యదర్శి ఖాళీచరణ్ కథర్దే తెలిపారు. సదాశివయ్య గత 10 సంవత్సరాల్లో 6వేలకు పైగా పాములను సంరక్షించారని, 600లకు పైగా మొక్కలను కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో సంరక్షిస్తున్నారని, పదుల సంఖ్యలో అంతరించిపోతున్న మొక్కలను సంరక్షించారని, తెలంగాణ అడవుల నుంచి 5 కొత్త మొక్కలను ప్రపంచానికి అందించారని వెల్లడించారు. అంతేకాకుండా వనపర్తి జిల్లాలోని తిరుమలయ్య గుట్టలో సంజీవని మొక్కను కనుగొనడమే కాకుండా అక్కడ ప్లాస్టిక్ పొల్యూషన్ జరగకుండా విద్యార్థులతో కలిసి కృషి చేశారని చెప్పారు. అనేక విద్యాసంస్థల్లో పర్యావరణం, పాములపై సుమారు 6లక్షల మంది విద్యార్థులకు అవగాహన కల్పించారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి అవార్డును రాష్ట్ర జీవ వైవిధ్య మండలి చైర్మన్ , ప్రభుత్వ కార్యదర్శి రజత్‌కుమార్ ప్రదానం చేశారు. అవార్డు అందుకోవడంపై కళాశాల ప్రిన్సిపాల్ అప్పియ చిన్నమ్మ,అధ్యాపక బృందం సదాశివయ్యను అభినందించారు.

# మారని అధికారుల పనితీరు..!

- అధికారులపై నిప్పులు చెరిగిన ఎంపీ రాములు
- సమావేశంపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు
- 12.30 గంటలు దాటిన హాజరు కాని అధికారులు, ప్రజా ప్రతినిధులు



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రాములు

**వంగూరు,మే23 ప్రభాతవార్త:**ప్రతి మూడు నెలలకొకసారి మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించే మండల సర్వస భ్య సమావేశంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తూ నిర్వహించాల్సిన సమయానికి హాజరు కాకపోవడం, గంటల తరబడి అధికారులు, ప్రజా ప్రతినిధుల కోసం వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. సకాలంలో సమావేశానికి హజరై తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేం దుకు ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకొని రావాల్సిన ప్రజా ప్రతినిధులు సైతం సమావేశానికి హాజ రు కాకపోవడం చూస్తే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేది ఎవ్వరి తరమవుతుందో.. వేసవి కాలంలో దాహం తీరక గ్రామాల్లో ప్రజలు అల్లాడుతుంటే ఆ శాఖకు సంబంధించిన అధికా రులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ గ్రామాల్లో సందర్శన చేయకపోవడం ప్రజలకు శాపంగా మారింది. ఇది ఇలా ఉంటే వంగూరు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి 12.30 గంటలు దాటిన అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో పలువురు ముక్కున వేలేసుకున్నారు. ఎంపీపీ భీమమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావే శానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు హజరయ్యారు. ఎంపీ రాములు సమావేశానికి హాజరైన మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమావేశానికి హాజరు కాకపోవడం విడ్డూరంగా మారింది. మధ్యాహ్నం 1 గంటల తర్వాత కొన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావడంతో ఎందుకు ఆలస్యంగా వచ్చారని, సమావేశమంటే నిర్లక్ష్యమా.? ప్రజా సమస్యలంటే పట్టింపు లేదా అంటూ ఆయా శాఖల - మిగతా3లో..

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూ.276 కోట్లు..

## పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే23 ప్రభాతవార్త:** రాష్ట్ర పురపాలక,ఐటి శాఖ మంత్రి ఈనెల 6న మహబూబ్‌నగర్ జిల్లా సమీపంలోని దివిటిపల్లి వద్ద ఐటి పార్కు ప్రారంభంతో పాటు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సందర్భంగా హైదరాబాద్ తర్వాత అతిపెద్ద అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అయిన మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో ప్రత్యేకించి మహబూబ్‌నగర్ మున్సిపాలిటీకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మంజూరు చేయాలని కోరారు. తన కోరిక మేరకు అడిగిన తక్షణమే 276 కోట్ల రూపాయలను విడుదల చేసినందుకు గాను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని స్టేట్ ఛాంబర్‌లో ఆయన జిల్లా అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రికి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, మున్సిపల్ మంత్రిని కోరడం జరిగిందని, దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తామని చెప్పినట్లు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన 276 కోట్ల రూపాయలతో పెద్ద చెరువు వద్ద 3 ఎస్‌ఎఫ్‌టిసిలతో పాటు, ట్రంక్ మెయిన్స్‌ల నిర్మాణం చేపడతామని, ఈ పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ తరహాలోనే మహబూబ్‌నగర్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ పనులన్ని సంవత్సరంలోపు పూర్తవుతాయని, ఈలోగా పెద్ద చెరువులోకి వచ్చే వర్షపు నీటిని బయటికి వెళ్లేందుకు గాను తగిన ప్రత్యామ్నయ ఏర్పాటు చేయాలని ఇరిగేషన్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లను ఆదేశించారు. దీంతోపాటు, ట్యాంక్‌బండ్‌ను సుందర పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని, శుద్ధి చేసిన నీటిని మాత్రమే పెద్ద చెరువులోకి వదిలే



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి ద్వారా చేపట్టిన పనులతో పాటు, జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, ఎంబిబిఎస్ కళాశాల స్టేడియం నిర్మాణం, అదేవిధంగా హౌసింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు, పట్టాల పంపిణీ తదితర కార్యక్రమాలన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నుండి పెద్ద చెరువులోకి నీటిని నింపేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు అందిస్తామని, ఇందుకుగాను అధికారులందరు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి కోరారు. పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అంతకు ముందు మంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెద్ద చెరువులో ప్లాట్లు కోల్పోయిన వారికి ఇంటి పట్టాలు ఇచ్చే విధంగా, అదేవిదంగా ఎనుగొండ రహదారి విస్తరణలో ఇండ్లు, స్థలాలు పోయిన వారికి జర్నలిస్టులకు తదితరులకు పట్టాలు పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన స్టేడియం పనులను జూన్‌లోపు పూర్తి చేయాలని జూన్‌లో జాతీయస్థాయి టోర్నమెంట్లు ఆడే అవకాశం ఉన్నందున వాటిని ఇక్కడే ఆడే విధంగా అధికారులు పనులను పూర్తిచేయాలని చెప్పారు. జిల్లా స్టేడియంలో క్రీడలో బాగా రాణించిన నికత్ జరీనా, జోడు, బాస్కెట్‌బాల్, బాక్సింగ్ తదితర క్రీడాకారుల శిల్పాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎంవిఎస్ కళాశాలలో చేపట్టిన స్టేడియంను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఆర్‌అండ్‌బి ద్వారా చేపట్టిన పనులకు త్వరితగతిన టెండర్లు వేయించి పనులు పూర్తయ్యేలా చూడాలని పంచాయతీరాజ్ ఆర్‌అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సైనేంట్ కంపెనీ ద్వారా జిల్లాలో నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన సంస్థను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినందున త్వరలోనే రాష్ట్ర ఐటి, మున్సిపల్ పరిపాలన శాఖ మంనరతి కె. తారక రామారావు జిల్లాకు రానున్నారని,ఆ రోజున సైనేంట్ కంపెనీ ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో పాటు, పెద్ద చెరువు వద్ద నిర్మించే డ్రైనేజీ, ట్రాఫిక్ సిగ్నల్స్, వైకుంఠధామం తదితర అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్‌ను ఇంజనీరింగ్ అధికారులను సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పెద్ద చెరువుల్లోకి మురుగునీరు రాకుండా కేవలం వర్షపు నీరువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, చెత్త రాకుండా జాలీలు ఏర్పాటు చేయాలని, రెండు వైపులా వర్షపు నీరు పోవడానికి అవసరమైనటువంటి తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేకించి నాళాలు ఆక్రమణ కాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఆర్డీఓ అనిల్ కుమార్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, హుడా ఛైర్మన్ గంజి వెంకన్న, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్‌అండ్‌బి ఇంజనీర్లు నరెందర్‌రెడ్డి, సుబ్రమణ్యం, స్వామి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సేంద్రీయ ఎరువుల వినియోగంలోనే అధిక దిగుబడులు..!

- రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలుచేయించాలి
- శాస్త్రవేత్తల సూచనలతో ఎరువులు రసాయనాలు
- వాడి పంట పెట్టుబడులను తగ్గించుకోవాలి
- యాసంగి వరిపంట సీజన్‌కు నెల రోజుల ముందు నాటాలి
- తెలంగాణలో రైతులకు ఉపయోగపడే
- పంటల భీమా తేవాలన్నదే సీఎం కెసిఆర్ లక్ష్యం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి



మంత్రి నిరంజన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న అధికారులు



అధికారులను సన్మానిస్తున్న మంత్రి

**వనపర్తి ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త :** సేంద్రీయ ఎరువులు వాడటం వల్ల భూమిని ఆరోగ్యవంతంగా చేసుకోవడంతో పాటు అధిక దిగబడిని సాధించవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక ఇందు గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మార్క్‌ఫెడ్ గోల్డ్ పేరుతో తయారు చేసిన సేంద్రీయ ఎరువులను రైతులకు పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి రైతులకు సేంద్రీయ ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకోకుండా తోచినట్లు రసాయన ఎరువులు వాడటం వల్ల దిగుబడి తగ్గడంతో పాటు భూసార సమతుల్యత లోపిస్తుందన్నారు. అందుకే నిపుణులు, శాస్త్రవేత్తల సూచనలకనుగుణంగా ఎరువులు, రసాయనాలు వాడి పంట పెట్టుబడులు తగ్గించుకోవాలని తెలియజేశారు. పంటల సాగువిధానం ప్రస్తుత పద్ధతుల ప్రకారం కొనసాగితే వందేళ్ల తర్వాత ఈ భూమి మీద ఒక్క పంట కూడా పండదని, ఇప్పటికే పంటలన్ని విషతుల్యమవుతున్నాయని తెలిపారు. ప్రజలంతా అనారోగ్యాల బారిన పడుతున్నారు. రైతు మనసుపెట్టి పనిచేస్తే ఆయనకు మించిన శాస్త్రవేత్త ప్రపంచంలో లేడని అభివర్ణించారు.యాసంగ వరి సాగు సీజన్ నెల రోజులు ముందుకు జరగాలని సూచించారు. ఈ విషయాన్ని వ్యవసాయ అధికారులు రైతులకు బలంగా చెప్పి చైతన్యం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రకృతి వైపరిత్యాలను మనం అడ్డుకోలేమని, అకాల వర్షాలు, వడగండ్ల వానలు రాకముందే పంటకాలం పూర్తయ్యేలా చూసుకోవాలని అప్పుడే రైతు నష్టపోకుండా ఉంటారన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తెలంగాణలో అత్యధికంగా మాంసం వినియోగం ఉందన్నారు.దేశంలో సగటున ఏడాదికి ఒకరు 6 కిలోలు మాంసం తింటుంటే తెలంగాణలో 24కిలోలు తింటున్నారని తెలిపారు. కెసిఆర్ తెలంగాణలో సాగునీటితో పాటు చెరువులలో ఉచితంగా చేప పిల్లలు, సబ్సిడిపై గొర్రెపిల్లలు, రైతులకు పంట పెట్టుబడి, పంటల కొనుగోళ్ల వందశాతం చేపడుతున్నారని తెలియజేశారు. వ్యవసాయ ఉత్పత్తుల కోసం ఆహారశుద్ధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు సిద్ధం చేస్తున్నదన్నారు. భవిష్యత్‌లో తెలంగాణలో 40 వరకు ఆయిల్‌పామ్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని దేశ అవసరాలు పూర్తి చేయనుందన్నారు. వ్యవసాయ అనుకూల విధానాలతోరైతు ఆదాయం, రాష్ట్ర ఆదాయం పెంచి దేశాభివృద్ధికి దోహద పడాలని తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. దురదృష్టవశాత్తు కేంద్రంలోని ప్రభుత్వం రైతు వ్యతిరేఖ - మిగతా3లో..

# ప్రారంభమైన భట్టి పాదయాత్ర..!

- పాల్గొన్న రాష్ట్ర, జిల్లా నేతలు



పాదయాత్రలో భట్టి విక్రమార్క, పార్టీ నేతలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే23, ప్రభాతవార్త :** సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. గత అయిదు రోజులుగా అనారోగ్యం కారణంగా యాత్రకు విరామం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆరోగ్య పరీక్షలు చేసిన వైద్యులు షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉన్నాయని, ఆరోగ్యం కాస్త మెరుగైందని చెప్పడంతో యాత్రను పునర్ ప్రారంభించారు. నవాబుపేట మండలం రుక్కంపేట నుంచి దొడ్డిపల్లి, కూచుర్ మీదుగా జడ్చర్లవైపు యాత్ర కొనసాగింది. భట్టికి దారిపొడవునా మహిళలు హారతులు పట్టగా, సమస్యలు తెలుసుకుంటూ భరోసా ఇస్తూ ముందుకు సాగారు. కాగా రేపు జడ్చర్లలో భారీ బహిరంగ సభకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో నేతలతో కలిసి ఏర్పాట్లపై చర్చించారు. జడ్చర్లలోని డా.బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రాగణంలో సభకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు. యాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఎర్రశేఖర్, ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, ఏఐసీసీ నేత సంపత్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్‌రెడ్డి, నేతలు సంజీవ్ ముదిరాజ్, జి.హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలకు మంజూరు చేసిన పల్లె దవాఖాన..!

- సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కలెక్టర్లకు సూచన





వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు,కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్, అధికారులు

**నారాయణపేట ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త :** మంగళవారం విడియో కాన్ఫరెన్స్ ద్వారా కెసిఆర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలకు అవసరమైన పల్లె దవాఖాన, సబ్ సెంటర్‌ల నూతన భవనాల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరిగిందని, వాటికి సరిపడా నిధులు సైతం అందుబాటులో ఉన్నందున నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంపై సమీక్షిస్తూ జూన్ రెండవ తేదీ నుండి జరగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని అందులో ఒకరోజు హెల్త్‌డేకు కేటాయించడం జరిగిందన్నారు. హెల్త్ డే రోజున ఇప్పటివరకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయని 24 జిల్లాల్లో గర్భిణీలకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే 9 జిల్లాలను ఎంపిక చేసివాటిలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన 24 జిల్లాలలో దశాబ్ది ఉత్సవాలలో పంపిణీ కార్యక్రమం ప్రారంభించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఇందుకుగాను ఈ 24 జిల్లాలలో ఉన్న గర్భిణీలకు సరిపడినంత కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు వచ్చాయా లేదా అనేది చూసుకోవాలని తెలియజేశారు. కంటి వెలుగుపై సమీక్షిస్తూ ఇప్పటికే జిల్లాలలో కొన్నికంటి వైద్య బృందాలు తమ లక్ష్యాలను పూర్తి చేసుకోవడం జరిగిందని, లక్ష్యాలను పూర్తి చేసిన బృందాల నుండి ఆప్తాల్మలజిస్ట్‌లు, మినహా - మిగతా4లో..

# సబ్‌సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్‌లు,అధికారులతో తన్నీరు
- హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,మే 23 ప్రభాతవార్త :** సబ్ సెంటర్ల నిర్మాణ టెండర్ ప్రక్రియ పూర్తిచేసి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రాష్ట్రస్థాయి వైద్యశాఖ ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లు, వైద్యశాఖ అధికారులతో జిల్లాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ చాంబర్ నుండి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమావేశంలో పాల్గొన్నారు. విడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వైద్యారోగ్య శాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో అనీమియా సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలు చేస్తుందని, మొదటిదశలో రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రస్తుతం మిగిలిన 24 జిల్లాలకు విస్తరిస్తున్నామని మంత్రి తెలిపారు. పుట్టబోయే బిడ్డల ఆరోగ్యం, తల్లి సంరక్షణకోసం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఉపయోగపడుతుందని,ప్రతి గర్భిణీ స్త్రీకి 2 సార్లు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తామని, రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం లాంచ్ చేయాలని మంత్రి తెలిపారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6.84 లక్షల మంది గర్భిణీ స్త్రీలు ఉంటారని, 2వ ఎఎన్‌సి రిజిస్ట్రేషన్, 3వ ఎఎన్‌సి రిజిస్ట్రేషన్ సమయంలో 2 సార్లు గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ ఇస్తామని, రాష్ట్రవ్యాప్తంగా 111 కేంద్రాలను గుర్తించామని, అక్కడ న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, దీనివల్ల అనీమియా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు. కెసిఆర్ కిట్ పథకం వల్ల రాష్ట్రంలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఎంఎంఆర్, ఐఎంఆర్ రేట్ల నియంత్రణలో దేశంలో 3వ స్థానంలో నిలిచామని, వందశాతం ఇన్సిస్టిట్యూషన్ డెలివరీలు జరుగుతున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ మాత్రమేనని, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ వల్ల కూడా మంచి ఫలితాలు సాధిస్తామని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా 2038 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌లను మంజూరు చేశామని, 422 సబ్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, మరో 177 పనులు చివరి దశలో ఉన్నాయని, 610 నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలో 63 సబ్ సెంటర్ భవనాలకు భూకేటాయింపులు జరగలేదని,వీటిపై కలెక్టర్‌కు శ్రద్ధ వహించి గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండే భూములను ఎంపిక చేసి సబ్ సెంటర్లు కేటాయించాలని, సబ్ సెంటర్‌లలో నిర్మాణం కోసం ముందస్తుగా జిల్లా ప్రజా పరిషత్తులకు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలకు నిధులను విడుదల చేశామని, వారం రోజుల్లో మరో 400 కోట్ల నిధులు విడుదల చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సబ్ సెంటర్ భవన నిర్మాణానికి నిధుల సమస్య లేనందున త్వరితగతిన 766 సబ్ సెంటర్ల టెండర్ల ప్రక్రియ ఫైనల్ చేసి పనులు ప్రారంభించాలని, సబ్ సెంటర్‌ను త్వరితగతిన వేగంగా నిర్మించి ప్రజలకు - మిగతా3లో..

# డెడ్‌లైన్ జూన్5..!

- పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలి
- తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ పనులు యుద్ధప్రాతిపదిక చేపట్టాలి
- సిద్ధాయపల్లి డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద ఎమ్మెల్యే ఆల సమీక్ష



డబుల్ బెడ్రూం ఇండ్లను అధికారులతో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆల

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాయపల్లి వద్ద పెండింగ్ సమస్యలన్నీ జూన్ 5వరకు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దాయపల్లి డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, సంప్, ట్యాంక్ పనులు వీలైనంత త్వరంగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 2న తెలంగాణ ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలను పెండింగ్‌లో ఉంచొద్దన్నారు. అనంతరం ఇండ్లను సందర్శించి, పట్టణ ప్రకృతి వనాన్ని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.

**కర్వెనకు ఆగస్టు వరకు నీళ్లు..**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన కర్వెన రిజర్వాయర్‌కు ఆగస్టు వరకు నీళ్ల వచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే ఆల పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారని తెలిపారు.ఇందులో భాగంగా పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు వివరించారు. భూత్పూర్ - మిగతా3లో..

## ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా..

### - పర్యవేక్షించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త :** ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో పారిశుధ్య పనులు చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ తెలిపారు. మంగళవారం 26వ వార్డుల్లో పారిశుధ్య ఏర్పాట్లను కమిషనర్ మహెమూద్ షేక్,వైస్‌చైర్‌పర్సన్ సారికారామ్మోహన్, కౌన్సిలర్లు, సిబ్బందితో కలిసి పర్యవేక్షించా రు. ఇండ్ల మధ్య, ఓపెన్ ప్లాట్ల లో పెరిగిన పిచ్చి మొక్కలను కార్మికులు తొలగించారు. డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఇండ్ల మధ్య



పనులను పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ సారిక

మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు నిరంతరంగా పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు చైర్‌పర్సన్ వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలూరి శశికిరణ్, వార్డు కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టడీ సర్కిల్‌లో బోధించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త :** తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ మహబూబ్‌నగర్‌లో వివిధ రకాల పోటీ పరీక్షల తరగతులు బోధించడానికి ఆసక్తి కలిగిన అనుభవం గల అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు వి పాండు, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆంగ్లం, ఆర్థమెటిక్ , రీజనింగ్,జాగ్రఫీ,పాలిటీ, భారతదేశ చరిత్ర, తెలంగాణ చరిత్ర, కరెంట్ అఫైర్స్, అర్థశాస్త్రం, భౌతిక శాస్త్రం,రసాయనశాస్త్రం, జీవశాస్త్రం, సైన్స్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్స్ సబ్జెక్టుల్లో పీజీ సంబంధిత సబ్జెక్టుల్లో 55శాతం మార్కులు కలిగిఉండాలన్నారు. ఆసక్తి అనుభవం ఉన్న వారు తమబయోడేటాతో మహబూబ్‌నగర్‌లోని శ్రీనివాసకాలనీలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఈనెల 26లోగా సమర్పించాలని సూచించారు.వివరాలకు 9885929862నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా జములమ్మ దేవాలయంలో పూజా కార్యక్రమం

**అమరచింత,మే 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఏరువాక పున్నమి సమీపిస్తుండడంతో అమ్మవారు పుట్టింటికి చేరుకుంటుందని ఈ సందర్భంగా అమరచింత భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పొటేళ్లు, కుడుములతో నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా నెల్లికొండి సురేందర్‌రెడ్డి గతంలో అమ్మవారి గర్భగుడిలో టైల్స్‌లతో ప్రదక్షిణ నిర్మాణం పనులు చేశామని అమ్మవారి అనుగ్రహంతో భక్తుల సౌకర్యార్థం భవిష్యత్తులో దేవాలయ ప్రాంగణంలో వంట చేసుకునేటందుకు విశ్రాంతి కొరకు రేకు షెడ్డు నిర్మాణ పనులు చేపడ



ఘనంగా జమ్ములమ్మ దేవాలయంలో పూజా కార్యక్రమం

తామని ఆలయ కమిటి అధ్యక్షులు మంగలి నర్సింహులుకు వివరించారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న నెల్లికొండి సురేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులకు ఆలయ కమిటి అధ్యక్షులు, కమిటి సభ్యులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎక్సైజ్, పోలీసుల సంయుక్త దాడుల్లో 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

**వెల్దండ, మే 23 ప్రభాతవార్త:** ఎక్సైజ్ పోలీసులు, సివిల్ పోలీసుల దాడుల్లో 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు అబ్కారీ ఎస్ఐ వెంకటేష్, వెల్దండ మండల ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామ పంచాయతీలో గల రాచూర్ తాండలో వడ్త్యావత్ ఘాన్స్య తన ఇంట్లో 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడంతో 30 కిలోల నల్ల బెల్లం, 2.5లీటర్ల నాటుసారా, అదే విధంగా వడ్త్యావత్ దేవులీ 100 లీటర్ల బెల్లం పానకం, 30



దాడుల్లో పట్టుబడ్డ ఘాన్స్య

కిలోల నల్లబెల్లాన్ని స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాలు, తాండాల్లో నాటుసారా ఎవరైన తయారు చేసిన, విక్రయిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్, కల్వకుర్తి అబ్కారీ శాఖ, వెల్దండ సివిల్ పోలీసులు ఉన్నారు.కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రఘునాథ్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఎక్సైజ్ సిబ్బంది సుమలతతో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

**వెల్దండ, మే 23 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్‌రావు అన్నా రు. వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో మంగళవారం క రాటే మాస్టర్ నీరటి కుమార్ ని ర్వహిస్తున్న వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని తిర్మన్‌దాస్ నాగరాజు గౌడ్‌తో కలిసి పొనుగోటి రవీంద ర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణ, మానసిక ఉల్లాసానికి విద్యార్థులకు కరాటే ఎంతో అవసరమని, ఉచిత కరాటే శిక్షణ శిబిరా న్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో భోగరాజు, అర్జున్, విద్యార్థులు శ్రీజన్‌రావు, సాయి తదితరులు ఉన్నారు.

## చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసిన డా.ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**అలంపూర్,మే 23 ప్రభాతవార్త :** అలంపూర్ మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం గొడుగులు పంపిణీ చేశారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా అలంపూర్ మున్సిపాలిటీలోని బస్టాండ్ ప్రధాన కూడళ్లలో పండ్లు, కూరగాయలు, చాయ్ అమ్మే చిరు వ్యాపారులకు ఆయన గొడుగులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, రోజంతా వేసవి ఎండ తీవ్రతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారికి నీడనివ్వాలనే ఉద్దేశంతో మిషన్ ఆర్‌ఎస్‌పి అనే కార్యక్రమం కింద చిరు వ్యాపారాలకు ఉచితంగా గొడుగుల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఉపశమనం పొందేందుకు తమ వంతుగా గొడుగులు పంపిణీ చేస్తున్నామని, రాబోయే రోజుల్లో అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంసి కేశవరావు, నియోజకవర్గం అధ్యక్షుడు బీఎస్పీ బి.మహేష్, నియోజకవర్గం ఇంఛార్జిలు మధుగౌడ్, కనకంబాబు, ఉపాధ్యక్షుడు సుంకన్న, నాగరాజు, నాగజ్యోతి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం

**గద్వాల ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త :** పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయం డికె బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు అలంపూర్ నియోజకవర్గంలో అలంపూర్ మండలంలోని ఉదయం 10 గం.లకు కెకె ప్లాజాలో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడమైనది. సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మ హాజరు కానున్నారన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమాయోజన పథకాల గురించి ఇంటింటికి తిరిగి పథకాల గురించి వివరించాలని రేపు మధ్యాహ్నం 2 గం.లకు గడప గడపకు బిజెపి ఇంటింటికి అరుణమ్మ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ప్రారంభిస్తారని అన్నారు. ఈనెల 26,27,28,29 తేదీలలో ధరూర్ మండలంలోని అన్ని గ్రామాలలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మ బిజెపి జెండా ఎగురవేస్తారని అన్నారు. కార్యక్రమలో పట్టణ అధ్యక్షుడు బండలవెంకటరాములు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ రజక జయశ్రీ నరసింహులు,జిల్లా ఉపాధ్యక్షుడు జమ్మిచడు ఆనంద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మాల శ్రీనివాస్, అయిజ మండల అధ్యక్షుడు నరసింహాశెట్టి బిజెపి సీనియర్ నాయకులు డబ్బిలేటి నరసింహ, కొత్త గణేష్, లక్ష్మణ్‌గౌడ్, బాలరంగ పాల్గొన్నారు.

# గూరకొండలో ముగిసిన ప్రతిష్టాపన మహోత్సవాలు..

### - ఘనంగా బోనాల వేడుకలు

**దేవరకద్ర,మే 23 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గూరకొండలో మంగళవారం గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా ముగిసాయి.ఈ సందర్భంగా ఉత్సవాల చివరిరోజు అమ్మవారి బోనాలవేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.గూరకొండలో ఈ నెల 21 ఈ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి.గ్రామంలో ఈ సందర్భంగా గ్రామదేవతలైన పోచమ్మ అమ్మవారు,ఊరలక్ష్మమ్మదేవి, గజ్జలమ్మ,కోటమైసమ్మ,నాభిశిల(బోడ్రాయి)లను ప్రతిష్టంచారు.ఈ సందర్భంగా మహోత్సవాల మూడవరోజు బోనాలవేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు.అలాగే వివిధహోమాలతో పాటు వివిధపూజాకార్యక్రమాలను నిర్వహించారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దీంతో గూరకొండలో గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా వివిధ దేవతా మూర్తుల గుళ్ళను మామిడితోరణాలతో పాటు రంగురంగుల విద్యు త్‌బల్బుల తో శోభాయమానంగా అలంకరించారు.మహోత్సవాలను పురస్కరించుకొని ఆడపడచులంతా పుట్టింటికి రావడంతో ఏ ఇంట్లో చూసిన వారి సందడే కనిపించి ఒది.ఈ పూజా కార్యక్రమాలకు గ్రామ స్థులు అధికసంఖ్యలో హాజరయ్యారు.దీంతో గూరకొండ భక్తిపా రవశ్యంతో పులకించి పోయింది. ఒక్కసారిగా పవిత్ర వాతావరణం నెలకొంది.



గూరకొండలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



గూరకొండలో నాభిశిలకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నేతల పూజలు..దేవరకద్ర మండలం గూరకొండలో గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవాల సందర్భంగా మంగళవారం గూరకొండ లో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.డిసిసి అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి,టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి దేవతామూర్తులకు ప్రత్యేక పూజల నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన సందర్భంగా వారికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు.ఘనంగా సన్మానించారు.

# రైతులకు విత్తనాలు... విద్యుత్ సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించాలి

### మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలు అధికారులు పరిష్కరించాలిఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి

**ఇటిక్యాల,మే 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గ్రామాల రైతులకు రానున్న ఖరీఫ్ సీజన్‌లో నాణ్యమైన విత్తనాలు సబ్సిడిపై అందించేలా చూడాలని, అలాగే వర్షాకాలం వస్తుండడంతో ఆయా సబ్ స్టేషన్‌ల ద్వారా పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యం ఉండేలా చూసుకోవాలని గ్రామాలలో విద్యుత్ స్థంభాల కొరత లేకుండా చూడాలని అదేవిధంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమావేశంలో లేవనెత్తిన సమస్యలను అన్ని శాఖల అధికారులు పరిష్కరించేలా చూసుకోవాలని ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ఎజెండాలను చదివి వినిపించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామాలకు సంబంధించిన విద్యుత్ బిల్లులు చెల్లింపులు కూడా సర్పంచ్‌లకు తెలియకుండా చెల్లిస్తున్నారని గ్రామాల పంచాయతీ బడ్జెట్‌కి సంబంధించిన అకౌంట్ కీ లు కూడా తమ దగ్గర లేవని చేసన పనులకు బిల్లులు సక్రమంగా అందడం లేదని సభ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాలలో ఆయా అంగన్‌వాడి టీచర్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసేలా చూడాలని మరికొన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని, కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మరికొన్ని గ్రామాల సర్పంచ్‌లు సభ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా వరి కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి 42 కేజీలకు బదులుగా అదనంగా ఒక కేజీ వడ్లను అదనంగా తీసుకుంటున్నారని సర్పంచ్ ఈదన్న సభ దృష్టికి తెచ్చారు. అంతేకాక కొత్తగా రేషన్ కార్డులు, ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి ఎప్పుడూ వస్తాయని సభ దృష్టికి పలువురు సర్పంచ్‌లు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవ, వైస్ ఎంపిపి సుజాత, డిప్యూటి తహసిల్దార్ నందిని, ఎంఈఓ రాజు, డాక్టర్లు మాధుర్య, భువనేశ్వరి, పిఆర్‌ఎఈ పాండురంగారావు, ఎపిఎం శోభారాణి, ఎంపిటిసిలు పద్మ, వెంకటేశ్వరమ్మ, మల్లేష్, కేశన్న, లూథర్, సర్పంచ్‌లు అయ్యమ్మ, జయచంద్రరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మల్లన్న, ఎర్రన్న, సూపరింటెండెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రాఘవ

## పెద్దదిన్నె ఎస్సీ కాలనీలో విద్యుత్ షాక్ లేకుండా చూడాలి..

### మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ వినతి పత్రం

**ఇటిక్యాల,మే 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ ఫెయిల్ అయినందున ఆ కాలనీలోని ఇళ్లకు విద్యుత్ షాక్ వస్తుందని ఇటీవల పది రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో ఒక బాలిక చనిపోయిందని విద్యుత్ షాక్‌కు గురికాకుండా చూడాలని మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపిపి స్నేహారెడ్డి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి,సంబంధిత విద్యుత్ ఏఈకి వినతి పత్రం ఇచ్చారు. వినతి పత్రంలో గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు గ్రామంలో ఐదు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు కావాలని అయితే రైతు వేదిక ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఎర్త్ ఫెయిల్ అయినందువల్ల ఎస్సీ కాలనీలో అన్ని ఇళ్లకు విద్యుత్‌షాక్ వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే కరెంటు షాక్‌తో జంతువులు చనిపోవడం జరిగిందని రైతు వేదికలో రైతులతో కలిసి సమావేశం నిర్వహించుకుంటున్నట్లు ఆ సమయంలో విద్యుత్ షాక్ తగిలితే ఇబ్బందులు తలెత్తుతాయని రైతువేదిక వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి అలాగే మరో నాలుగు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను తనిఖీ చేసి వాటికి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని ఫిర్యాదులో సర్పంచ్ గోవర్ధనరెడ్డి కోరారు. ఈసందర్భంగా ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డిలు మాట్లాడుతూ సర్పంచ్ ఇచ్చిన వినతి పత్రం ఆధారంగా పెద్దదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ షాక్‌కు గురి కాకుండా చూడాలని విద్యుత్ శాఖ ఏఈని ఆదేశించారు.



విద్యుత్ షాక్ రాకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పిస్తున్న సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి

## విపక్ష కౌన్సిలర్ల వార్డులపై వివక్ష :విజయరాములు



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు

**అమరచింత,మే 23 ప్రభాతవార్త:** సిసిరోడ్ల మంజూరు,పనుల పూర్తి విషయంలో విపక్ష కౌన్సిలర్లు ఉన్న వార్డుల పట్ల అధికార పార్టీ, అధికారులు వివక్ష చూపుతున్నారని అమరచింత మూడోవార్డు కౌన్సిలర్ సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు విమర్శించారు. మంగళవారం తన వార్డులో సిసి రోడ్ల పనులను సిపిఐ నాయకులతో కలిసి పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడారు. అధికార పార్టీ కౌన్సిలర్ ఉన్న వార్డుకు వెయ్యి మీటర్లు సిసి రోడ్డు మంజూరు చేస్తే, విపక్ష కౌన్సిలర్లు గెలిచిన రెండు,మూడు, నాలుగు, వార్డులకు కలిపి 1000 మీటర్లు కూడా మంజూరు చేయలేదన్నారు. రెండు, మూడు, నాలుగు వార్డులకు మంజూరు చేసిన పనులకు కూడా ఏ ఏరియాలో రోడ్డు వేయాలో స్పష్టత లేదన్నారు. విపక్ష కౌన్సిలర్ల మధ్య తగాదా పెట్టాలన్నది అధికార పార్టీ దురుద్దేశమని విమర్శించారు. మూడో వార్డులో తనకు తెలియకుండా డిఈ, కాంట్రాక్టర్, అధికార పార్టీ వారు కలిసి రోడ్డు వేస్తామని చదును చేయించారన్నారు. అవసరమైన సీరియల్ మే 13న సైట్‌లో ఉంచారని, ఈ రోజుకు 10 రోజులైందని పనిమాత్రం మొదలు పెట్టలేదని విమర్శించారు. పైగా కౌన్సిలర్ పని చేయనివ్వటం లేదని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. డిఈ, కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా తమ ఇష్టారించిన పని చేస్తామంటున్నారని ఇది సరైనది కాదన్నారు.ప్రజలు దీన్ని గమనించాలన్నారు.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మూడో వార్డులో పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డి.ఈ మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. పనులు ప్రారంభించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్రహాం, భాస్కర్ పాల్గొన్నారు.

## భక్తి ద్వారానే ముక్తి లభిస్తోంది..

### -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, మే 23 ప్రభాతవార్త:** భక్తి ద్వారానే ముక్తి లభిస్తోందని, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాలు, తాండాల్లో, దేవాలయాలాభివృద్ధికి విరివిగా కృషి చేస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. వెల్దండ మండల పరిధిలోని కుందారం తాండ గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణ పనులకు మొదటి విడతలో భాగంగా గ్రామ సర్పంచ్ కవిత సరేందర్, మాజీ ఎంపిటీసీ గన్యానాయక్‌లతో పాటు ఆలయ నిర్వాహకులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.1లక్ష చెక్కును విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా, నాణ్యతగా పూర్తి చేయాలని, గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాలయాలతో పాటు నూతన దేవాలయాల నిర్మాణాలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని,



ఆలయాభివృద్ధికి చెక్కు అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

గ్రామాల్లో, పల్లెల్లో నిత్య పూజల వల్ల ప్రజలు సుఖ సంతోషాలతో వర్థిల్లుతారన్నారు. కార్యక్రమంలో తాండ వాసులు, ఫౌండేషన్ సభ్యులు మహేష్, రమేష్, చంద్రశేఖర్, కొండలుయాదవ్, రమేష్‌గౌడ్, సుఖ్‌జీవన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వీఓఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి..

**వెల్దండ,మే 23 ప్రభాతవార్త:** మహిళా సంఘాల సభ్యుల అభున్నతికై అహర్నిశలు కృషి చేస్తున్న వీఓఎల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్ అన్నారు. వెల్దం డ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వీఓఎలు చేపడు తున్న దీక్ష శిబిరాన్ని మంగళవారం వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్ సందర్శించి సంఘీభావం తెలిపారు. వీఓఎల సమస్యలను పరిష్కరిం చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వీఓఎలు మహిపాల్, జంగమ్మ, వనిత, వసంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



వీఓఎలకు సంఘీభావం తెలుపుతున్న వైస్ ఎంపీపీ

## శ్రీ తిమ్మప్పస్వామిని దర్శించుకున్న జడ్పీ చైర్‌పర్సన్



**మల్దకల్, మే 23 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మంగళవారం ఆదిశిలా క్షేత్రమైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు,అర్చకులు మధుసూదనాచారి,రవి వాల్మీకి పూజారులు పూర్ణ కుంభ స్వాగతం పలికి దేవాలయంలో వారి పేరిట అర్చనలు నిర్వహించారు.అనంతరం శేషవస్త్రంతో దంపతులను ప్రహ్లాదరావు సత్కరించి స్వామివారి చరిత్ర పుస్తకాన్ని వారికి అందజేశారు.కార్యక్రమంలో అమరవాయి కృష్ణారెడ్డి,కురువ పల్లయ్య పాల్గొన్నారు.

## కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త :** 2023–24 సంవత్సరాలనికిగానూ కార్పొరేట్ ఇంటర్ కళాశాలలో ప్రవేశాలకు అర్హులైన గిరిజనుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం ఛత్రు తెలిపారు. పదో తరగతిలో మార్కులు (7 జీపీఏ)పైగా సాధించిన గిరిజన విద్యార్థులు ఈనెల 22 నుంచి జూన్ 3వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## గూరకొండలో ప్రశాంత్‌రెడ్డికి సన్మానం..



**దేవరకద్ర,మే 23 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గూరకొండలో మంగళవారం గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవాలలో పాల్గొన్న దేవరకద్రకు చెందిన టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత రెడ్డికి గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతిష్టించిన దేవతామూర్తులకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,వాకిటి అంజనేయులు,పరమటి వీరారెడ్డి,మహేశ్,వెంకటేశ్,గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు..

**దేవరకద్ర,మే 23 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం 152 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2059 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1660 ధర పలికింది.అలాగే 48 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1569 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1429 ధర పలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

## గూరకొండలో డిసిసి అధ్యక్షుడి పూజలు



**దేవరకద్ర,మే 23 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గూరకొండలో మంగళవారం జరిగిన గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవాలలో డిసిసి అధ్యక్షుడు మదుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామదేవతలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామానికి వచ్చిన మదుసూధన్‌రెడ్డిని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన కార్యక్రమానికి మదుసూధన్‌రెడ్డి విరాళాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తుంది..

- అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి
- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకాలను పంపిణీ చేసిన మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:**ప్రభుత్వ ఉద్యోగం పొందుటకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి సూచించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఇందు గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకాలను మంత్రి చేతుల మీదుగా ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని శ్రద్ధతో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

చదివి ప్రభుత్వ కొలువులు సాధించాల న్నారు. గ్రూప్ 1,2,3,4 పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు ఈ పుస్తకం ఎంతో ఉపయుక్తం గా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నుషిత, మార్క్‌ఫెడ్ చైర్మన్, డైరెక్టర్లు, సీపీఓ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం..

**కోయిల్‌కొండ,మే 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ ఇస్తున్నట్లు ప్రకటన చేస్తూ విధి విధానాలను ఖరారు చేయాలని సంబంధిత శాఖ అధికారులను సీఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేయడంతో మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం మండల ఎంపిడిఓ కార్యాలయంలో సీఎం కెసిఆర్ చిత్రపటానికి, నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల శ్రమకు ఫలితం దక్కిందన్నారు. నాలుగు సంవత్సరాల కల నెరవేరిందన్నారు. పంచాయతీ కార్యదర్శును పర్మినెంట్ చేస్తూ ప్రకటన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డికి మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



క్షీరాభిషేకం చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం..

**బస్తీ దవాఖానాలతో ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ వైద్య సేవలు:ఎమ్మెల్యే డా.విఎం. అబ్రహం**

**అయిజ,మే 23 ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని బస్తీ దవాఖానాలతో ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ వైద్య సేవలు అందనున్నాయని ఎమ్మెల్యే అబ్రహాం పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో 13 లక్షల వ్యయంతో నిర్మించిన బస్తీ దవాఖానను స్థానిక కౌన్సిలర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బస్తా దవాఖానాలు ప్రజలకు అత్యంత చేరువలో వైద్యసేవలు అందుతాయని అన్నారు. అదేవిధంగా 12 లక్షల వ్యయంతో వైకుంఠధామం ప్రారంభించారు. అనంతరం 2 లక్షల వ్యయంతో నూతనంగా వాటర్ ట్యాంకర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమంలో కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## జిల్లెల్ల గ్రామంలో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

**కల్వకుర్తి, మే 23 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో మంగళవారం ఉదయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గుమ్మకొండ సరోజ, వెంకట్‌నారాయణలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నాప శ్రీశైలం-ప్రేమలత దంపతుల కుమారులు ఇద్దరు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహ కారాలు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాల యాలాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు రవి, మల్లయ్య, మహేందర్, భీరయ్య, శ్రీహరి, సాయిబాబా, మహేష్,హరికృష్ణ, నితిన్, గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.


గ్రామస్తులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఫౌండేషన్ చైర్మన్

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:**తిమ్మాజిపేట మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన మీసాల జానకి రాములు సోమవారం తన స్వగ్రామంలోని ఒక బావి దగ్గర తన ఇద్దరు కుమార్తెలకు ఈత నేర్పడానికి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానకి రాములు చిన్న వయస్సులో మృతి చెందడం చాలా బాధకరమని, అతని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.


మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాములు

## ఆర్.ఆర్.ఆర్ సెంటర్లపై ప్రజలకు అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, మే 23 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణ పరిధిలోని వార్డు నెం.11,12ల్లోని ప్రజలకు యూటీఎఫ్ భవనలో, 13,22 వార్డుల్లోని ప్రజలకు గాంధీనగర్‌లోని పాఠశాలలో ఆర్.ఆర్.ఆర్ (రెడ్యూస్, రీయూస్, రీసైకిల్)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి దగ్గర అయిన నిరూపయోగంగా ఉన్న వస్తువులు పుస్తకాలు, బట్టలు, బ్యాగులు, బొమ్మలు, చెప్పులు, బూట్లు వంటి ఇతర వస్తువులు ఏవైనా ఉంటే వాటిని పట్టణంలో ఏర్పాటుచేసిన ఆర్.ఆర్.ఆర్ సెంటర్లలో,మున్సిపాలిటి భవన్‌లో అందించాలన్నారు. ఇట్టి వస్తువులు ఎవ్వరికైతే అవసరం ఉంటాయో వారికి తిరిగి అందిస్తామన్నారు.కార్యక్రమంలో కమిషనర్ ఆశ్రిత్‌కుమార్,కౌన్సిలర్స్ చైతన్యరెడ్డి, బోజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, సుధ, రమాకాంత్, ఐటీసీ కోఆర్డినేటర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఆర్.ఆర్.ఆర్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# జహంగీర్ పీర్ ఐటిఐకి పూర్వ వైభవం..!

## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్


నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 23 ప్రభాతవార్త :** ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన జహంగీర్ పీర్ ఐటిఐకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు తమవంతు సహకారం అందిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జహంగీర్ పీర్ ఐటిఐలో చదువుకున్న విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. హాజీ గఫార్ పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న జహంగీర్ పీర్ ఐటిఐ కార్యాలయంలో జహంగీర్ పీర్ ఐటిఐ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధ్యక్షుడిగా సయ్యద్ అబ్దుల్ ఖాదర్‌షా, ఉపాధ్యక్షుడిగా సల్మాన్, కార్యదర్శిగా అబ్దుల్ ముక్తధీర్, కోశాధికారిగా ఇమ్రాన్, సభ సభ్యులు సత్తార్, జాకీర్‌ఖాన్, అచార్ ముక్సాద్, సయ్యద్ అలీ అలియాస్ బాబా, సాదిక్, ముష్రత్‌ల చేత మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జహంగీర్ పీర్ ఐటిఐ అంటే ఈ ప్రాంతం మొత్తం ఎంతో ప్రఖ్యాతి అని మళ్లీ ఆ స్థాయిలో ఈ కళాశాను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. నూతన పాలకవర్గం ఐటిఐ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. సెట్విన్,న్యాక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా జహంగీర్ పీర్ ఐటిఐ విద్యార్థులకు కూడా శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు దక్కేలా చేస్తామన్నారు. వక్ఫ్ బోర్డులో గతంలో దోపిడి జరిగేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటి చైర్మన్ రెహమాన్, వక్ఫ్ బోర్డు కమిటి చైర్మన్ అన్వర్‌పాషా, వక్ఫ్ కాంప్లెక్స్ కార్యదర్శి జాకీర్, ఈద్గా కమిటి చైర్మన్ తకి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**షాషాబ్‌గుట్ట దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

జహంగీర్ పీర్ ఐటిఐ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి షాషాబ్‌గుట్ట దర్గాలో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# మారని అధికారుల పనితీరు..!

మొదటి పేజీ తరువాయి భాగం...



పంచాయతీ రాజ్ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీ రాములు


సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

అధికారులపై ఎంపీ రాములు మండిపడ్డారు. ఎందుకు ఆలస్యమైందని ప్రశ్నించగా... అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం ఉన్నందున మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావడానికి ఆలస్యమైందని అధికారులు ఎంపీ రాములుకు విన్నవించడంతో... మండల సర్వసభ్య సమావేశం మండలంలో జరుగుతుంటే... ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏం సమావేశం నిర్వహించారని, అంత అవసరమేమిటని, ఈ రోజే సమావేశం నిర్వహించాల్సిన అత్యావసరమేమిటని ఎంపీ అధికారులపై నిప్పులు చెరిగారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకునేందుకు నివేధికను తయారు చేయాలని ఎంపీ రాములు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్‌గౌడ్, రంగాపూర్ సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ రాజునాయక్, ఎంపీడీఓ విజయభాస్కర్, వైస్ ఎంపీపీ సంధ్యా, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సబ్‌సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం...

అందుబాటులోకి తీసుకుని రావాలని,సబ్ సెంటర్ల నిర్మాణ పురోగతిపై కలెక్టర్లు తరచుగా రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలకు నూతనంగా మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు, బస్తీ, పల్లె దవాఖానాలు, డయాగ్నోస్టిక్ హబ్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి అధికారులను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 3208 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని,వీటిలో ఇప్పటికే 2995 మైల్డ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించామని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న 211 పోస్టులను జిల్లా స్థాయిలో భర్తీ చేయాలని మంత్రి తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి కింద ఎంపిక చేసిన 1141 బిఎఎంఎస్ అభ్యర్థులకు 6 నెలల పాటు బ్రిడ్జి కోర్సు శిక్షణ అందించాలని వీటిలో ఇప్పటివరకు 708 మంది అభ్యర్థులకు శిక్షణ పూర్తి చేశామని, 201 మంది అభ్యర్థులకు శిక్షణ ప్రక్రియ జరుగుతుందని, కంటి వెలుగు కార్యక్రమం చివరి దశకు వచ్చినందున మిగిలిన అభ్యర్థులకు సైతం బ్రిడ్జి కోర్సు ప్రారంభించాలని మంత్రి పేర్కొన్నారు. 80 పని దినాలలో రాష్ట్ర వ్యాప్తంగా కోటిన్నర మంది ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కంటి పరీక్షలను విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రి కలెక్టర్లను, వైద్య సిబ్బందిని అభినందించారు.రాష్ట్రంలో 1.5 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 21.4 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్, 17.08 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కంటి వెలుగులో లక్ష్యాన్ని పూర్తి చేసుకున్న 737 బృందాలలోని స్టాఫ్ నర్సులు, ఎఎన్ఎంలు, వైద్యాధికారులను ఆసుపత్రులలో విధులకు పంపాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆప్తామాలజిస్టులను మిగిలి ఉన్న కంటి వెలుగు బృందాలకు అటాచ్ చేసి మరింత విస్తృతంగా ప్రజలకు పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు. సిపిఆర్ శిక్షణపై వైద్యాధికారులు శ్రద్ధ వహించాలని, నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు సిపిఆర్‌పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. సిపిఆర్ శిక్షణపై వైద్యాధికారులు శ్రద్ధ వహించాలని, నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు సిపిఆర్‌పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో 15 రోజులపాటు తీవ్రమైన ఎండలు ఉంటాయని, ఎండల కారణంగా వడదెబ్బ బారిన ప్రజలు పడకుండా అవసరమైన సూచనలు,సలహాలు అందజేయాలని, ఉపాధి హామీ కార్మికులు పనిచేసే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని మంత్రి సూచించారు. విడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ కోసం జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని, న్యూట్రిషన్ కిట్లు అందించే పరికరాల నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని, గర్భిణీ స్త్రీలు అధిక సమయం వేచి చూడకుండా త్వరగా కార్యక్రమాన్ని జరిగేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ సెంటర్ నిర్మాణ పనులకు నిధులు అందుబాటులో ఉన్నాయని, త్వరితగతిన టెండర్లను పిలిచి పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. శశికళ, పిఆర్ ఇంజనీర్ ఆంజనేయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువుల వినియోగంలోనే అధిక దిగుబడులు..!

మొదటి పేజీ తరువాయి భాగం..


సేంద్రీయ ఎరువులను అందజేస్తున్న మంత్రి



మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

విధానాలతో ముందుకు సాగుతున్నదని అన్నారు. ఎరువుల సబ్సిడిపై కేంద్ర మంత్రులు వింతగా మాట్లాడుతున్నారని సబ్సిడి కేంద్రం ప్రత్యేకంగా భరించదని రాష్ట్రాల ఆదాయం మీదనే కేంద్రం మనుగడ సాగిస్తున్నదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ఒక విఫల పథకంగా పేర్కొన్నారు. ఇందులో ప్రీమియం వసూలు ఎక్కువ ఇచ్చే పరిహారం తక్కువ అని తెలియజేశారు. తెలంగాణలో రైతులకు ఉపయోగపడే పంటల భీమా పథకం తేవాలన్నది ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులు వాడటం వల్ల భూమిని ఆరోగ్యంగా పెట్టడతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం వనపర్తి జిల్లాలో పంపిణీచేస్తున్న సేంద్రీయ ఎరువులు మిగిలిన జిల్లాలలో సైతం ఉత్పత్తి పెంచి వినియోగం పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు, మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అవసరమైన వ్యవసాయ సలహాలు, సూచనలు ఇవ్వడం వల్ల గత 5 సంవత్సరాల నుండి గణనీయమైన పంటల ఉత్పత్తి పెరిగిందన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ఛైర్మన్ మార గంగారెడ్డి, మార్క్‌ఫెడ్ సభ్యులు విజయకుమార్, ఉమ్మడి జిల్లాల నుండి వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# డెడ్‌లైన్ జూన్5..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

మున్సిపాలిటీ పరిధిలోని మినీ ట్యాంక్‌బండ్‌ను ఎమ్మెల్యే ఆల సందర్శించారు. ట్యాంక్‌బండ్ వద్ద పారిశుధ్య పనులు, చెరువులో ముళ్ల చెట్ల తొలగింపు పనులను పరిశీలించారు.

**జాతీయ హోదా ఏమైంది..**

పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తామని ఇదే భూత్పూర్ సాక్షిగా ప్రధాని మోడీ ఇచ్చిన ఏమైందని ఎమ్మెల్యే ఆల ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులపై కేంద్రం వివక్ష చూపుతుందనడానికి ఇదే సాక్ష్యమన్నారు. దేవరకద్ర రైల్వే బ్రిడ్జి విషయంలోనూ జాప్యానికి కేంద్రమే కారణమని, ఇక్కడి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్‌తో చర్చించి రూ.25కోట్ల నిధులు మంజూరు చేయించుకొని ఆర్‌వోబీ నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. బ్రిడ్జి ప్రారంభించిన మూడు రోజులకే రైల్వే గేటు మూసి వేయడం ఎంతవరకు సమంజసమని రైల్వే అధికారులను ప్రశ్నించారు. అచలపక్షం నేతలతో కలిసి తీర్మాణం చేయించి కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసిన పట్టించుకోలేదని తెలిపారు. రైల్వే బ్రిడ్జిని కేంద్రమే పూర్తి చేయాల్సిందిపోయి ఇలా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, కమిషనర్ నూరుల్‌నజీబ్, ఈఈ వెంకట్‌రెడ్డి, ఏఈలు మెత్యుశల, ప్రశాంత్, స్వామి, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, తాసిల్దార్ చెన్నకిష్టన్న పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## చెక్కు పంపిణీ చేసిన వ్యవసాయ శాఖ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:**అడ్డకల్ మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన లోకమోని రాములు ఇటీవల అపెండెక్స్ ఆపరేషన్ నిర్వహించుకున్నారు. ఇట్టి విషయాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకోగా... మంత్రి చొరవతో మంజూరైన రూ.35వేల చెక్కును మంగళవారం లబ్ధిదారుడు సోదరుడు బాలరాజుకు మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యం.శ్రీధర్, నర్సింహ్మా, బాలరాజు తదితరులు ఉన్నారు.



## హజ్ యాత్రికులకు టీకాలు..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న భక్తులకు ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటల నుంచి నాగర్‌కర్నూల్‌లోని ఉయ్యాలవాడ వద్ద గల మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న జేఎస్ గార్డెన్‌లో టీకా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు కొరంపేట మదర్సాకు చెందిన ముఫ్తి తస్లీమ్ అన్సారీ ద్వారా శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ టీకా శిబిరాన్ని పర్యవేక్షిస్తారన్నారు. ఈ టీకా శిబిరాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా హజ్ యాత్రికులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అపూర్వ సమ్మేళనం..



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:**మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం పూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కాలం నాటి రోజులను నెమరువేసుకున్నారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసుకున్న సమవేశంలో అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకన్న, చెన్నకేశవులు, రాజేశ్, ప్రవీణ్, యాదయ్య,ఆశన్న, వెంకటయ్య, బాలయ్య, అనురాధ, నాగమణి, రాధిక పాల్గొన్నారు.

## కంచుపాడు జమ్ములమ్మ ఆలయంలో భక్తుల సందడి

**ఉండవెల్లి,మే 23 ప్రభాతవార్త :** కంచిపాడు గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ జములమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి భక్తులు వచ్చి ఉత్సవాలు జరుపుకున్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన ఆలయం కాబట్టి తమ మొక్కులను తీర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.



## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలసిన హర్షవర్ధన్‌రెడ్డి

**దేవరకద్ర,మే 23 ప్రభాతవార్త:** భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గాలిరెడ్డి హర్ష వర్ధన్‌రెడ్డి కలిశారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి హర్షవర్ధన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఘనంగా సన్మానించారు.నాయకుడు వెదిరే యోగేశ్వ ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తొలి సంతకం సీఎం కప్ ఫైల్ పైనే..

**- రాష్ట్ర స్థాయి విజేతలకు రిజర్వేషన్ల కల్పనపై చర్చిస్తాం..**

**- విజేతలకు బహుమతులు అందజేసిన క్రీడల శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23,ప్రభాతవార్త :** నూతన సచివాలయం ప్రారంభమయ్యాక మొదటి సంతకం సీఎం కప్ క్రీడల ఫైల్ పైనే చేశానని ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన జిల్లా స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీ తీసుకొచ్చామని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించి ప్రతిభకలిగిన క్రీడాకారులను వెలికితీయడం గొప్ప విషయమన్నారు. ఉద్యోగాల్లో క్రీడలకు 2శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడల విజేతలకు కూడా రిజర్వేషన్ కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. సీఎం కప్ ద్వారా రాష్ట్రంలో మొత్తం 6వేల మంది క్రీడాకారులు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పథకాలు సాధించారని తెలిపారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి

**ట్యాంక్ బండ్ పనుల పరిశీలన..** జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్ వద్ద జరుతున్న అభివృద్ధి పనులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. వర్షపు నీటిని పెద్ద చెరువులోకి మళ్లించేలా డ్రైనేజీ నీటిని దిగువకు పంపించేలా చేపట్టాల్సిన పనులపై అధికారులకు పల సూచనలు చేశారు. అంతకముందు మహబూబ్‌నగర్ రూరల్ మండలం తెలుగుగూడెం గ్రామానికి చెందిన పి శేఖర్ కూతురు పి.ప్రణవికి సీఎంసహాయనిధి నుంచి మంజూరైన రూ,2లక్షల చెక్కును బాధిత కుటుంబానికి క్యాంప్ కార్యాలయంలో మంత్రి అందజేశారు.

## సమస్యలో ఉన్న మహిళలకు అండగా షీటీఎం:ఎఎస్ఐ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో షీ టీం బృందం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీటీఎం ఏఎస్ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ పెరిగే కొద్ది ఉపయోగంతో పాటు మహిళలపై దాడులు పెరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఏదైనా సమస్యను ఎదుర్కొన్నట్లైతే తక్షణమే షీ టీంకు సమాచారమందించాలని సూచించారు. షీటీఎం నెంబరు 8712657676కు సమాచారమివ్వాలని, సమస్యను 100 శాతం మూడో కంటికి తెలియకుండా తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు తమకేదన్న సమస్య వస్తే ధైర్యంగా ఉండాలని, దానిని పరిష్కరించే వరకు షీటీం అండగా ఉంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో చిన్న వయస్సులోనే ప్రేమ అనే ట్రాక్‌లో పడి విద్యార్థినులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దాని వలన అటు తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు తీవ్రంగా కృంగిపోవాల్సి వస్తుందని, విద్యార్థినులు చదువుపై ధ్యాస ఉంచాలన్నారు. కార్యక్రమంలో షీటీం అధికారి వెంకటయ్య, ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా, ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారి ఉమాదేవి,వనిత తదితరులు పాల్గొన్నారు.

## విజిల్స్ రూబెల్లా వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**గద్వాల ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త :** మిజిల్స్, రుబెల్లా వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో మీజిల్స్, రుబెల్లా వ్యాధిపై వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన ఎలిమినేషన్ కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023 వరకు మిజెల్స్ రోబెల్ల దేశంలో లేకుండా చూడడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే 9 నుండి 12 నెలల వరకు ఎంఆర్‌డోస్ ఒకటి 16 నుండి 24 నెలలలోపు వారికి ఎంఆర్ డోస్ 2 ప్రతి పిల్లవానికి ఇవ్వాలన్నారు. ఎక్కడైనా ఎమ్మార్ పాజిటివ్ కేసు వెలువడితే ఆ ఇంటి చుట్టు పక్కల దాదాపు 300 ఇండ్లనుసర్వే చేయాలన్నారు. ప్రతి ఇంట్లో 9 నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలు ఎంతమంది ఉన్నారో వారికి అడిషనల్‌గా వన్ ఎమ్మార్ డోస్ వ్యాక్సిన్, విటమిన్ ఏ ద్రావణం త్రాగించాలని తెలిపారు.జ్వరం ఉన్నవారికి సిరం శాంపిల్‌ను తీసుకుని హైదరాబాద్‌లోని ఐపిఎం ల్యాబ్‌కు పంపాలన్నారు.కార్యక్రమంలో ఎస్ఎంఒ డా. అజ్, డిఎంహెచ్ఒ డా. శశికళ, డా. ప్రవంతి,డిడిఎం రామాంజనేయులు, డివిఎల్ నరేంద్రబాబు, డిపిఒ మాధవి,జిల్లా దోమాలజిస్టు డా. సుమిత్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇల్లు: ఎంపీపీ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేస్తామని ఎంపీపీ డా.కదిరె శేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు భూత్పూరు మండలం కొత్తూరు గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణానికి ఎంపీపీ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థల ఎంపిక అనంతరం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేతులమీదుగా ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తామని తెలిపారు.గ్రామంలో ఇల్లు లేని పేదలు ఎవరూ ఉండొద్దనే కృత నిశ్చయంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఆల సహకారంతో ఇప్పటికే మద్దిగట్లలో ఇండ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదిక జరుగుతున్నాయన్నారు. విడుతల వారీగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు తప్పక మంజూరు చేస్తామని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, నారాయణగౌడ్, సర్పంచ్ యాదయ్య, లక్ష్మయ్య, కాంట్రాక్టర్ బాబు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో స్టేట్ 9వ ర్యాంక్ సాధించిన తలారి మానస...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** బిజినపల్లి మండలంలోని వట్టెం గ్రామానికి చెందిన తలారి మానస విద్యార్థిని కల్వకుర్తి గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఈ విద్యా సంవత్సరం పూర్తి చేసినది. మొదటి సంవత్సరంలో 485 మార్కులతో స్టేట్ 9వ ర్యాంక్ సాధించినది. రాష్ట్రంలో 9వ ర్యాంక్ సాధించిన బిజినపల్లి మండల విద్యార్థి మానసను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అభినందించి శాలువాతో సన్మానించారు. రాబోవు రోజుల్లో మరింతంగా చదువులో రాణించి ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## విక్టోరియా రాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబలి, చలివేంద్రం..

**కల్వకుర్తి, మే 23 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో విక్టోరియా రాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రం మరియు చలివేంద్రాలను కల్వకుర్తి బీఆర్ఎస్ సీనియర్ నేత బృంగి ఆనంద్‌కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శివరాంలు కలిసి ప్రారంభించారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని, చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, విక్టోరియా ట్రస్ట్ వ్యవస్థాపకులు విక్టోరియా రాణి, అధ్యక్షులు జాన్సన్ అండ్, కౌన్సిలర్ ఏజాస్, బీఆర్ఎస్ నాయకులు జూపల్లి రాములు, బహుజన భీముడు, బీఆర్ఎస్ యువ నాయకులు దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## రైతుల వారి ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని వట్టెం గ్రామం వద్ద ఉన్నటువంటి తుల్జ భవాని, వెంకటేశ్వర రైస్ మిల్లులను మంగళవారం అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ తనిఖీ చేశారు. రైస్ మిల్లర్స్ రైతులు వద్ద నుంచి సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రైతులకు ఏ మాత్రం ఇబ్బంది కలిగించిన అట్టి రైస్ మిల్లలపై తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైస్ మిల్లర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం రైస్ మిల్లర్ల యజమానులు రైతుల ధాన్యం నుంచి క్వింటాలుకు 2 కిలోల ధాన్యం మాత్రమే అధికంగా తీసుకోవాలన్నారు. అది కూడా తూర్పు ఆరా పెట్టుకొని వచ్చిన రైతుల ధాన్యం నుంచి ఒక్క గింజ ధాన్యం కూడా అధికంగా తీసుకోవడానికి వీల్లేదన్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే వెంటనే స్థానిక అధికారులు, లేకుంటే నేరుగా తనకే ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. తాళ్ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేయాలని ఆదేశించారు.

## గొర్రెల లబ్దిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి

**నారాయణపేట ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త :** గొర్రెల పంపిణీ కింద లబ్దిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ ఈ నెలాఖరులోగా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పశు వైద్యాధికారులతో గొర్రెల పెంపకం, పాల ఉత్పత్తి తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మలివిడత గొర్రెల పెంపకం కార్యక్రమం కింద అర్హత కలిగిన 10817 మందికిగాను ఇప్పటి వరకు 5724 మంది లబ్దిదారుల వాటా చెల్లించడం జరిగిందని, ఆయా లబ్దిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ ఈనెల 31 లోగా సంబంధి ధృవపత్రాలను సేకరించి నిర్వహించాలని అన్నారు. ప్రతి లబ్దిదారుని బ్యాంక్ ఖాతా, కులం, ఆధార్ తదితర పత్రాలను తీసుకోవాలని అన్నారు. అప్‌లోడ్ చేయడానికి అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్‌లను నియమించుకోవాలని సూచించారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెంపొందించడానికి రైతులకు అదనపు ఆదాయ మార్గాలకు పాడి పరిశ్రమపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 810 లీటర్ల పాల సేకరణ విజయ డైరీ సేకరిస్తుందని తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీనివాస్‌కుమార్, సహాయ సంచాలకులు, విఎఎస్‌లు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు

**దేవరకద్ర, మే 23 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలంలోని పర్టిలైజర్ దుకాణాలను మంగళవారం రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలోని రిజిస్టర్‌లతో పాటు పలు పత్రాలను, స్టాక్‌లను వారు పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఎడిఎ సుధారాణి, సీడ్ సర్టిఫికేషన్ అధికారి ప్రసన్న, సిఐ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ సెంటర్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జూన్ 2న నిర్వహించే తెలంగాణ ఉత్సవాల్లో మొదటి రోజు హెల్త్‌డేకు కేటాయింపు**

**-కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**వనపర్తి ప్రతినిధి,నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** జిల్లాకు మంజూరు చేసిన పల్లె దావఖాన సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, పల్లె దవాఖానా, కంటి వెలుగు, సీపీఆర్ ట్రైనింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలకు అవసరమైన పల్లె దావఖాన సబ్ సెంటర్ల నూతన భవనాల నిర్మాణాలకు మంజూరు చేయడం జరిగిందని, వాటికి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంపై మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుంచి జరుగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఒక రోజు హెల్త్ డే కే కేటాయించడం జరిగిందని, ఇప్పటి వరకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయని 24 జిల్లాల్లో హెల్త్ డే రోజున గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన 24 జిల్లాల్లో ఉన్న గర్భిణీలకు సరిపడినంత కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు వచ్చాయా లేదా అనేది పరిశీలించాలని ఆయన ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమంపై వివరిస్తూ ఇప్పటికే జిల్లాలో కొన్ని కంటి వైద్య బృందాలు తమ లక్ష్యాలను పూర్తి చేసుకున్నారని, మిగతా జిల్లాల్లో తమ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్‌బిఎస్‌కే సెంటర్లను తరుచుగా సందర్శిస్తూ వాటి పనితీరు మెరుగు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఆర్ శిక్షణ ఇంకా ఎక్కడైనా ఇవ్వనట్లైతే శిక్షణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. రాబోవు 15 రోజులు ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని ప్రజలకు వడదెబ్బ భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు షెడ్‌లను ఏర్పాటు చేయాలని, మంచినీరు తదితర మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ జిల్లాకు 59 హెల్త్ సెంటర్లకు గాను 38 పల్లె దావఖాన సబ్ సెంటర్లు మంజూరు చేయడం జరిగిందని, వాటి నిర్మాణ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు

డాక్టర్ శశంకర్, ఏఓ సాయినాథ్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ నరేంద్రకుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా పల్లె దావఖాన సబ్ సెంటర్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్ జిల్లాకు మంజూరు చేసిన పల్లె దావఖాన సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, పల్లె దవాఖానా, కంటి వెలుగు, సీపీఆర్ ట్రైనింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలకు అవసరమైన పల్లె దావఖాన సబ్ సెంటర్ల నూతన భవనాల నిర్మాణాలకు మంజూరు చేయడం జరిగిందని, వాటికి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంపై మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుంచి జరుగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఒక రోజు హెల్త్ డే కే కేటాయించడం జరిగిందని, ఇప్పటి వరకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయని 24 జిల్లాల్లో హెల్త్ డే రోజున గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన 24 జిల్లాల్లో ఉన్న గర్భిణీలకు సరిపడినంత కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు వచ్చాయా లేదా అనేది పరిశీలించాలని ఆయన ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమంపై వివరిస్తూ ఇప్పటికే జిల్లాలో కొన్ని కంటి వైద్య బృందాలు తమ లక్ష్యాలను పూర్తి చేసుకున్నారని, మిగతా జిల్లాల్లో తమ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్‌బిఎస్‌కే సెంటర్లను తరుచుగా సందర్శిస్తూ వాటి పనితీరు మెరుగు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఆర్ శిక్షణ



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు

ఇంకా ఎక్కడైనా ఇవ్వనట్లైతే శిక్షణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. రాబోవు 15 రోజులు ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని ప్రజలకు వడదెబ్బ భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు షెడ్‌లను ఏర్పాటు చేయాలని, మంచినీరు తదితర మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా నిర్మించాల్సిన 107 పల్లె దవాఖాణా నిర్మాణాలు ఉండగా ఇప్పటి వరకు 11 పూర్తయ్యాయని, మరో 19 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కొన్నింటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని, వారం రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలకు మంజూరు చేసిన పల్లె దవాఖాన..!

మొదటి పేజీ తరువాయి భాగం...

మిగిలిన సిబ్బంది తమ తమ రెగ్యులర్ విధులకు హాజరయ్యే విధంగా చూసుకోవాలని సూచించారు. కంటి వైద్య నిపుణులు మాత్రం ఇంకా మిగిలిపోయిన లక్ష్యాలను మిగతా టీంతో కలిసి వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్‌లు ఆర్‌బిఎస్‌కె సెంటర్లను తరచుగా సందర్శిస్తూ వాటిని సమీక్షించాలని, పనితీరు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిపిఆర్ శిక్షణ ఇంకా ఎక్కడైనా ఇవ్వనట్లయితే శిక్షణ పూర్తి చేయాలని సూచించారు. రాబోయే మరో 15 రోజులు ఎండల తీవ్రత ఉంటుందని వాతవరణశాఖ హెచ్చరించినందున జిల్లాలోని ప్రజలకు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలకు షెడ్ ఏర్పాటు చేయడం మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి. విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో కెసిఆర్ న్యూట్రిన్ కిట్ ప్రారంభం దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. జిల్లాలో 38 పల్లె దవాఖానాలు మంజూరు కాగా, ఇప్పటిరకు 14 భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయని, 7 భవనాలు నిర్మాణాలు పూర్తయ్యాయని,7 భవనాలు పూర్తి కానున్నాయని, 8 భవనాలు పురోగతిలోఉన్నాయని, 4 టెండర్ ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 2,26,751 మందికి కంటి పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా,ఇప్పటివరకు 2,15,800ల మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 280 గ్రామ పంచాయతీలు, 56మున్సిపల్ వార్డులు ఉండగా, 218 గ్రామ పంచాయతీలు 51 మున్సిపల్ వార్డులలోని అర్హత కలిగి, కంటి సమస్యలు కలిగిన ప్రజలకు పరీక్షలు నిర్వహించామని తెలిపారు. 39,626 రీడింగ్ గ్లాసులు జిల్లాకు అదనంగా 32,608 మందికి అవసరమైన వారికి అందించామని తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ మేరకు 24,812 మందికి అవసరమైన కంటి అద్దాల కొరకు ఇండెంట్ పంపగా, 19,732 సరఫరా కాబడి పంపిణీ జరుగుతుందని తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. రాంమోహన్‌రావు, పంచాయతీ రాజ్ ఇంజనీర్ నరెందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రక్తహీనత సమస్యను పూర్తిగా తొలగించాలి:జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలు, గర్భిణీలను గుర్తించి సరైన సమయంలో సరైన మందులు ఇచ్చి రక్తహీనత నుంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం పాలెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. రక్తహీనత కలిగిన పిల్లలకు టీకాలు, కంటి వెలుగు, ఆర్.బి.ఎస్.కే సేవలు, 102 వాహనా సేవలుపై సమీక్షా నిర్వహించారు. పిల్లలకు ఇవ్వాల్సిన టీకాలు అన్ని సక్రమంగా ఏదీ తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎఎన్ఎం, ఆశాలపై ఉంటుదన్నారు. ఏ ఒక్క టీకా మర్చిపోయిన ఆ పిల్లాడికి అన్యాయం చేసినవారవుతారని, అదే విధంగా పిల్లలు, గర్భిణీలు చాలా మంది రక్తహీనతతో బాధపడుతున్నారని, వారిని గుర్తించి సరైన వైద్యం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇచ్చి క్రమం తప్పకుండా తినిపించగలిగినప్పుడే రక్తహీనతతో కాపాడినవారవుతారని తెలిపారు. ఆర్‌బిఎస్‌కే వారు ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ ఉండాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలో 24 వేల మంది కాటరాక్ట్ సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందని, వీరందరిని ఒక ప్రణాళిక గడువులోగా శస్త్ర చికిత్స చేయించాలని సూచించారు. ఇందుకు కంటి వెలుగు ప్రోగ్రాం అధికారికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ముందు ఒక మండలాన్ని ఎంచుకొని అందులో గుర్తించిన కంటి సమస్య రోగులకు ప్రణాళిక ప్రకారం శస్త్ర చికిత్స చేయించి కంటి సమస్యలు లేని మండలంగా ప్రకటించాలన్నారు. తర్వాత మిగిలిన మండలాలు చేపట్టి కంటి సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. జిల్లాలో గర్భిణీలకు పరీక్షల నిమిత్తం ప్రసవాలకు తరలించడానికి ప్రభుత్వం 102 వాహనాలను అందుబాటులో ఉంచిందని, జిల్లాలో మొత్తం 14 వాహనాలు ఉండగా వాటిని గర్భిణీలు సరిగ్గా వినియోగించుకోవడం లేదన్నారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. గర్భిణీలు ప్రసవానికి గాని టీకాలకు వచ్చినప్పుడు 102 ఉచిత వాహనంలోనే తరలించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిపై సరైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అనంతరం వ్యాక్సిన్ నిల్వ ఉంచే గదిని కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.సుధాకర్‌లాల్, ఇమ్యూనైజేషన్ అధికారి రవినాయక్, డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకటదాస్, ప్రోగ్రాం అధికారి రేణయ్య, మెడికల్ అధికారులు, మిడ్ లెవల్, హెల్త్ ప్రొవైడర్లు, ఆర్.బి.ఎస్.కే సిబ్బంది తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## దవాఖానాల పనులు వేగవంతం చేయాలి: వీసిలో ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త :** పల్లె దవఖాన, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్, పల్లె దవాఖాన, కంటి వెలుగుపై జిల్లా కలెక్టర్లు, వైద్యారోగ్యశాఖ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో 2083 పల్లె దవాఖాన, సబ్ సెంటర్‌ల నూతన భవనాల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరిగిందని, వాటికి సరిపడా నిధులు సైతం అందుబాటులో ఉన్నందున నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మూడు నెలల్లో వీటిని పూర్తి చేయాలని అన్నారు. బస్తీ దవాఖానాలను కూడా ప్రారంభించాలని, ఇందుకు సంబంధించిన పనులు పూర్తిచేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. సబ్ సెంటర్‌లను గ్రామం వెలుపల కాకుండా గ్రామంలోనే నిర్మించాలని, ఒకవేళ స్థలం లేనట్లయితే గ్రామ పంచాయతీ సముదాయంలో లేదా గ్రామ పంచాయతీ భవనంపై భాగంలో నిర్మించవచ్చని మంత్రి తెలిపారు. ఇటీవలే 1060 మంది కొత్త డాక్టర్లకు పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని, ఆయా మెడికల్ కళాశాలలో వారు జాయిన్ అవుతున్న సందర్భంగా వారందరితో ముఖాముచ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలందరికి కొత్త డాక్టర్ల నియామకంపై తెలియజేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంపై సమీక్షిస్తూ జూర్ రెండవ తేదీ నుండి జరగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని అందులో ఒకరోజు హెల్త్‌డేకు కేటాయించడం జరిగిందన్నారు. హెల్త్ డే రోజున ఇప్పటివరకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లుపంపిణీ చేయని 24 జిల్లాల్లో గర్భిణీలకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే 9 జిల్లాలను ఎంపిక చేసి వాటిలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన 24 జిల్లాలలో దశాబ్ది ఉత్సవాలలో పంపిణీ కార్యక్రమం ప్రారంభించాల్సి ఉంటుందని తెలిపారు. కంటి వెలుగుపై సమీక్షిస్తూ ఇప్పటికే జిల్లాలలో కొన్ని కంటి వైద్య బృందాలు తమ లక్ష్యాలను పూర్తిచేసుకోవడం జరిగిందని, లక్ష్యాలను పూర్తిచేసిన బృందాల నుండి ఆప్తాల్మలిస్ట్‌లు, మినహా మిగిలిన సిబ్బంది వారి రెగ్యులర్ విధులకు హాజరయ్యే విధంగా చూసుకోవాలని వివరించారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, ఇంఛార్జి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. భాస్కర్ నాయక్, కంటి వెలుగు ప్రోగ్రా అధికారి వినోద్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఇంజనీర్ నరెందర్‌రెడ్డి,టిఎస్ ఎంఐడిసి జైపాల్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.



హాజరైన కలెక్టర్ రవినాయక్, జిల్లా అధికారులు

## రేవంత్‌రెడ్డిని కలిసిన అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల 25న నిర్వహించే పీపుల్స్ మార్చ్ పాద యాత్రకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రావాలని కోరుతూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆహ్వానం పలికారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్‌లో రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. బహిరంగ సభకు హాజరై నాయకులు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపాలని కోరారు. ఆహ్వానం పలికిన వారిలో డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.



## కార్పొరేట్ కళాశాలకు విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రాంలాల్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరానికి గాను కార్పొరేట్ కళాశాలల యందు ఇంటర్మీడియట్ చదువుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, డిసేబుల్డ్, మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రాంలాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2023 సంవత్సరంలో 10వ తరగతిలో 7జీపీఎ ఆపైన సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థినీ విద్యార్థులు 22-05-2023 నుంచి తేదీ:03-06-2023 ఆన్‌లైన్‌లో ఈ పాస్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, తెలంగాణ రెసిడెన్షియల్, బెస్ట్ అవలెబుల్ స్కూల్స్, నవోదయ పాఠశాలలు, తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చదివిన విద్యార్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు.

## సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ పునర్ వ్యవస్థీకరణ చేసిన సీఎం కేసీఆర్‌కు పంచాయతీ రాజ్ ఇంజనీర్ల తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలను ఈఈపీఆర్ దామోదర్‌రావు తెలిపారు. శాఖ పునర్ వ్యవస్థీకరణకు ఎనలేని కృషి చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, దీనికి ప్రోత్సహించిన మంత్రి తన్నీరు హరీష్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞాభివందనలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి శరతన్న ఆర్థికసాయం

**గండీడ్,మే23 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గం, మహ్మదాబాద్ మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన రాకం రమేష్ శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు రోడ్డుప్రమాదంలో గాయపడి మరణించారు. ఈ వార్త తమ అనుచరులతో తెలుసుకున్న బిజెపి నాయకులు కెఎస్ఆర్ ట్రస్టు ఛైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి అందుబాటులో లేని కారణంగా వారి అమ్మ అయిన కెఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి భరోసా కల్పిస్తూ రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, మండల బిజెవైఎం అధ్యక్షులు శ్రీనివాస్, బిజెవైఎం ఉపాధ్యక్షులు పవన్, బిజెవైఎం జనరల్ సెక్రెటరీ హరిప్రసాద్,మల్లేష్,శ్రీను,రవి , కుటుంబ సభ్యులు ఉన్నారు.

## యోగా కేంద్రానికి పది లక్షలు మంజూరు..

**ప్రొసీడింగ్ అందజేసిన మంత్రి నిరంజన్‌రెడ్డి**

**వనపర్తి టౌన్, మే 23 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వనపర్తి మహిళా నిత్య యోగసాధన కేంద్రం భవన నిర్మాణం కొరకై గతంలో ప్రకటించిన విధంగా ప్రభుత్వం నుండి రూ. 10 లక్షల నిధులు మంజూరు చేయించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ మహిళలకు అందజేశారు. మహిళా నిత్య యోగ సాధన కేంద్రం వనపర్తి జిల్లా పక్షాన మంత్రికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, మహిళా నిత్య యోగ సాధన కేంద్రం సభ్యులు పి. శోభావతి, భార్గవి, జ్యోతి, జయమ్మ, సుచిత్ర, నీలవతి,చంద్రకళ, రోజా, మహిళా యోగా సభ్యులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లను కలిసి ఎస్పీ కుమార్తె

**నారాయణపేట ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త :** యుపిఎస్‌సి పరీక్షలలో నారాయణపేట ఎస్పీ కుమార్తె నూకల ఉమాహారతి ఆలిండియాలో మూడవ ర్యాంక్ సాధించడంతో మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో ఉమా హారతికి పుష్పగుచ్చం అందించి అభినందించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

